

# మనసు వెనుక...

## -వేల్పుల ఆగ్నేస్

భర్త నుంచి నిరాదరణకు గురయిన స్త్రీ వేరొక పురుషునిలో ప్రేమను వెతుక్కుం టుంది. కానీ, అక్రమ సంబంధం పెట్టుకోవ డానికి మానసిక సంఘర్షణ అనుభవించవల సిన అవసరం ఏముంది?

పై ప్రశ్న నేను రాబర్టును వివాహం చేసుకున్న తొలి రోజులలో తల ఎత్తింది. మాకు టామ్, బెట్టీ పుట్టిన తర్వాత మరింత సంక్షోభం ప్రారంభమైంది నా మదిలో. దానికి కారణం నా భర్త రాబర్ట్ ప్రవర్తనే. రాబర్ట్ డగ్లస్ అమెరికన్. యునైటెడ్ స్టేట్స్‌లో పెద్ద ఇండస్ట్రియలిస్ట్. వ్యాపార నిమిత్తం ఇండియా వచ్చినప్పుడు ఓ పార్టీలో పరిచయమయ్యాడు నాకు.

రాయల్ ఫ్యామిలీలో పార్టీలు, బాయ్‌ఫ్రెండ్స్, సరదాలు చాలా మామూలు విష యాలు. కానీ, నేను వాటిపట్ల అంత ఇంట్రెస్ట్ చూపలేదు. దానికి కారణం ఛాందస భావాలుగల మామ్మ అయితే, మరికొంత నా వ్యక్తిత్వం.

ఆడపిల్లతో పరిచయాన్ని స్నేహం వరకే పరిమితం చేసే సంస్కార వంతులు ఎంత మంది వున్నారో నాకు తెలియదు కానీ, దుర్వినియోగం చేసే ప్రబుద్ధులు ఎక్కువని అనుభవ పూర్వకంగా నాకు తెలుసు. ఎప్పుడైనా స్నేహితురాళ్ళ బలవంతం మీద పార్టీ లకు వెళ్ళినా మగాళ్ళతో కల్సి డాన్స్ చేసేదాన్ని కాదు. ఒంటరిగా ఓ మూల కోకోకోలా మాత్రం సిప్ చేస్తూ కూర్చుండేదాన్ని. నా జీవితం, నా ఇష్టం అన్న ధోరణి నాది. అందు లోకి రెండోవ్యక్తి ప్రసక్తి రానీయను. నాగురించి తెల్సిన నా ఫ్రెండ్స్ పార్టీలకైతే రమ్మం టారు కానీ విస్కీ తాగమని బలవంతం చేయరు.

నేను ఇతరులగూర్చి పట్టించుకోను. నా గురించి ఎవరేమనుకున్నా... నెవర్‌మైండ్! ఎవ్రీథింగ్ ఈజ్ పెర్‌ఫెక్ట్ ఇన్ ద వరల్డ్! అని నా ఉద్దేశ్యం. మంచి, చెడు అన్నవి మనం గీసుకున్న సరిహద్దులు మాత్రమే. ఒక్కమాటలో చెప్పాలంటే...నా మూలంగా ఎవరికీ ద్రోహం జరగకూడదు. ఎవరైనా నాకు ద్రోహం తలపెడితే క్షమించగల స్వభావం నాది. వీలైనంతలో ఇతరులను ఆదుకోవడం నా ధర్మంగా భావిస్తాను. భారతీయ సంస్కృతి అంటే నాకెంతో గౌరవం.

ఇదిగో! సరిగ్గా ఈ నా భావాలే రాబర్ట్‌ను ఆకట్టుకున్నాయి కాబోలు. మా పరిచయ మైన కొద్దిరోజులకే నాతో అన్నాడు. ''అనూరాధా! మేము పేరుకు మాత్రం క్రైస్తవులం. కానీ మాకు అపకారం చేసినవాళ్ళను క్షమించి ఉపకారం చేయలేం నీలాగా. అందుకే భారతీయ స్త్రీలంటే నాకు గౌరవం'' ఆ క్షణం భారతీయురాలిగా నేనెంతో గర్వప డ్డాను.

అనతి కాలంలోనే మా స్నేహం ప్రేమగా చిగురించింది. అతను నన్ను ఆకట్టుకోవ డానికి కారణం అతని నిజాయితీ. రాబర్ట్ తనే ముందుగా పెళ్ళి ప్రస్తావన తెచ్చాడు నా దగ్గర. ఆ తర్వాత ఓ మాట సూటిగా అన్నాడు. ''అనూ డియర్! నాకు అందమైన ఆడవాళ్ళంటే బలహీనత. అమ్మాయి ఒప్పుకుని అవకాశం దొరికితే సరదాగా గడిపే స్తాను. ఆ ఒక్క విషయం తప్ప మీతో నేనేమైనా అభ్యంతరంగా ప్రవర్తిస్తే నిరభ్యంత రంగా మీరు విడాకులు ఇవ్వవచ్చు. కానీ నాకు నేనుగా మీకు విడాకులు ఇవ్వను'' అతని ముఖంలో ప్రతిఫలించిన అమాయకత్వానికి ముగ్ధురాలిని అయ్యాను.


నిజమే! సెక్స్ అనేది వారి దేశంలో ఓ శారీరక ప్రక్రియ. ఆకలేస్తే అన్నం తిన్నంత ఈజీగా తీసుకుంటారా చర్యని. కానీ మనదేశంలో సెక్స్‌కి పవిత్రతను ఆపాదించి కేవలం భార్యాభర్తలకు మాత్రం అనుమతిచ్చి వారిమధ్య అనురాగ బంధం చిగురించే విధంగా భావిస్తారు. వివాహేతర సంబంధాలను మన చట్టం అనుమతించదు.



అడల్ట్స్ ఓన్లీ!

''ఒక్కమాట...నామాట అని కాదు...మీలాగే మీ భార్య పూర్తి స్వేచ్ఛను...అంటే సంబంధాల విషయంలో మీరు కోరేంత స్వేచ్ఛను కోరుకుంటే?'' నిర్మొహమాటంగా అడిగాను నేను. ఒక్క క్షణం అతనేం మాట్లాడలేదు. ఆ తర్వాత ''అనూ డియర్! నానుంచి నీకు సరియైన సుఖం లేకుంటే నీకు నచ్చిన మగాడితో ఎంజాయ్ చెయ్యి. ఆ విషయం నాదాకా తేవద్దు. అయితే దాని ప్రభావం మన సంసారం మీద పడకూడదు'' అని ఖచ్చితంగా అన్నాడు. నివ్వెరపోయాను నేను.

''నా భార్య వేరే మగాడితో తిరిగితే ఒప్పుకోను!'' అని అతనంటే సంతోషించి వుండేదాన్ని.




మధ్య మా వివాహం ముగిసింది. సింపుల్‌గా గుళ్ళో పెళ్ళి చేస్కున్నాం.

నెల రోజులూ సరదాగా గడిచాయి. హనీమూన్ రోజులూ, వెన్నెల విహారాలూ, సన్నజాజులూ గులాబీలు పోటీపడి పరిమళాలతో ముడేసిన రాత్రులు...నాకు జీవితాంతం గుర్తుండే మధురానుభూతులవి.

రాబర్ట్ నిజంగా వసంత పురుషుడే. అతని మాటలు, చూపులు, ముద్దులు, కౌగిలింతలు, ఏకాంతంలో అతను చూపే సహనం, అలసినపుడు సేదదీరే పద్ధతి, కవ్వింతలు అన్నీ అద్భుతంగా అలరించేవి నన్ను. హాయిగా గడిచాయి నెలరోజులూ.

ఇక భర్త ఎక్కడుంటే భార్య అక్కడే మనుగడ సాగించాలి కదా! నెల రోజుల తర్వాత అతడితో అమెరికా వెళ్ళాను. ఆ తర్వాత నాలో సంఘర్షణ చెలరేగింది. అతను బిజినెస్ పనిమీద బయటికెళ్ళినపుడు కలవరపడేది నా అంతరాత్మ. 'ఏ సుందరీమణి కౌగిలిలో స్వర్గం వెతుక్కుంటున్నాడో కదా?' స్త్రీ సహజమైన అసూయ జనించేది నా మనస్సులో. అయినా పెళ్ళికిముందే అంత నిర్మొహమాటంగా చెప్పేశాడుగా? పైగా ఇక్కడ విడాకులు సాధారణ విషయం. తనని మాటలతో బురిడీ కొట్టించి, పెళ్ళి చేసుకుని ఆపై మోజు తీరాక డైవోర్స్ ఇస్తే? కానీ, రాబర్ట్ అలా ఎన్నడూ చేయడు. అయినా ఆ మాటే అతడిని డైనింగ్ టేబుల్ దగ్గర అడిగాను. అతడు తినడం కూడా ఆపేసి తీవ్రంగా కోప్పడ్డాడు.

నా సందిగ్ధత గమనించి చిరునవ్వు నవ్వుతూ ''మీ ఇండియాలో ఆడవాళ్ళకు బలహీనత వుండదని నా నమ్మకం. భర్తలో ఎన్ని లోపాలున్నా క్షమిస్తారనే నేను నా బలహీనత గూర్చి చెప్పాను. ఆ తర్వాత నీ ఇష్టం. నా భార్యను వంచించడం నా అభిమతం కాదు'' అని అన్నాడు రాబర్ట్. తెప్పరిల్లి హాయిగా నవ్వాను నేను. అతడిని పెళ్ళాడాలని నిశ్చయించుకున్నాను. పెళ్ళాం బిడ్డలుండీ వేరే స్త్రీలతో అక్రమ సంబంధాలు పెట్టుకుని భార్యముందు నటించే మగాళ్ళకంటే ఈ రాబర్ట్ బెటర్ మరి! పెళ్ళికిముందే ఇంత మంచితనాన్ని ప్రదర్శించిన ఇతన్ని నమ్మవచ్చు పూర్తిగా.

**భర్త ఇంట్లో లేడు. నేను తలారా స్నానం చేసి గాలికి అలా కురులు వదిలేశాను. మహేశ్‌కు ఇష్టం అయిన లేత గులాబీ రంగు చీర, మేచింగ్ జాకెట్ వేసుకున్నాను. మహేశ్ రాక కోసం ఎదురు చూడసాగాను.**

నేను మా ఇంట్లో మా పెళ్ళి విషయం చెప్పాక మామ్మ చాలా గొడవ చేసింది. ''ఏంటీ! సిగ్గులేక ఆ పరాయి దేశస్తుడిని పెళ్ళాడతావా? మనదేశంలో మగాళ్ళు గొడ్డుపోయారా? పాపిష్టిదానా! మన సాంప్రదాయాన్ని మంట గలిపావు కదే?'' అని విరుచుకు పడింది నాపైన.

''మామ్మా! మనం అందరం ఒకటే. దేవుడు ఒక్కడే. మరి ఎందుకీ వితండవాదం? కులం, మతం అనే ప్రాకులాట!'' నా మనసులో భావాల్ని మామ్మతో చెబితే యుద్ధం జరుగుతుంది మా ఇంట్లో. అందుకే మౌనం వహించాను. చివరకు మా బాబాయి కలగజేసుకుని ''చూడు పెద్దమ్మా! ఈ కాలం కులం, మతం ఎవరు చూస్తున్నారు. మనకు అబ్బాయి మంచితనం ముఖ్యంగానీ'' అని మామ్మని శాంతపరిచాడు. మామ్మగారి సణుగుళ్ళ

''నిజం చెప్పేశానని నన్నొక ఫూల్‌లా భావించవద్దు. నువ్వు తెలుసుకోనవసరం లేని నా పర్సనల్ విషయాలు నీతో చెప్పను. అలాగే నువ్వు చేసినా సంతోషిస్తాను. అయితే ఒకటి మాత్రం ష్యూర్! నీకు పోటీ మరొకరు వుండరు. అలాగే నాక్కూడా! మన వీక్నెస్ మన దాంపత్యానికి అడ్డురాకూడదు. ఇక విడాకుల ప్రసక్తి ఎక్కడ?'' అంత నిర్దుష్టమైన అతని నిర్ణయం విన్నాక ఇక నా మనసులోని సంశయాన్ని ప్రక్కన పెట్టాను.

మూడేళ్ళ మా అన్యోన్య దాంపత్యానికి ప్రతీకలు టామ్, బెట్టీలు. అతను పిల్లల్ని తీసుకుని చర్చికి వెళతాడు. నేను మాత్రం ఇంటిదగ్గరే పూజ, భగవద్గీతా పఠనం చేస్తాను. అతనిలో సుగుణం ఏమిటంటే ఏనాడూ అతను నన్ను చర్చికి రమ్మని బలవంతం చేయలేదు. పైపెచ్చు ''మనం నడిచే దారులు వేరైనా గమ్యం ఒక్కటే'' అంటాడు. అలా 'మతం' మా ప్రేమకు అడ్డుకాలేదు. అయితే ప్రవాసాంధ్రుడు అయిన మహేశ్ పరిచయం నాలో కొత్తకోరికల్ని రేపింది.

సరోజ కజిన్ మహేశ్. వాళ్ళిద్దరూ కూడా భారతీయులే. మా ఇంటికి దగ్గరే. ఒకరోజు సరోజను మా ఇంటికి ఆహ్వానించాను బోర్ ఫీలయి. ఆమె కూడా మహేశ్‌ను తనవెంట తీసుకొచ్చింది. నేను అప్పుడప్పుడు పత్రికలకు రచనలు చేస్తూంటాననే విషయం సరోజకు తెలుసు.

''ఈమె అనూరాధ. రచయిత్రి!'' అని నన్ను మహేశ్‌కు పరిచయం చేసింది. ఆమె అతిశయోక్తికి నాకు నవ్వు వచ్చింది. లేకపోతే నేను పెద్ద రచయిత్రినా? ఏదో నాకు తోచిన కథలూ, జోకులూ, కవితలూ రాస్తుంటా పత్రికలకు, అంతే. మహేశ్ మెడికల్ స్టూడెంట్. కట్నం బాగా వస్తుందన్న పేరాశతో ఇక్కడ చదివిస్తున్నారు అతని తల్లిదండ్రులు. అతని ప్రతి మాటలో 'తాను మగాడిగా పుట్టడమే ఓ క్వాలిఫికేషన్' అన్న అహంభావం వుంటుంది.

## A జోక్స్

### పుస్తకం

''అంత గాఢంగా ప్రేమించిన అమ్మాయిని ఎందుకు వదులుకున్నావురా?''

''ఓసారి నేను వాళ్లింటికి వెళ్లేసరికి ఆమె చేతిలో ఓ పుస్తకం కనిపించిందిరా''

''ఏమిటా పుస్తకం?''

''పెళ్లికి ముందు సెక్స్''

★★★

### సంతృప్తి

రచయిత, రచయిత్రి ప్రేమించుకున్నారు. పెద్దల అనుమతితో పెళ్లి కూడా చేసుకున్నారు.

వారిని శోభనం గదిలోకి పంపారు.

ఒకరి కొకరు ముద్దులు పెట్టుకున్నారు.

కాసేపయ్యాక 'మిగతా వచ్చేవారం' అంటూ నిద్రలోకి జారిపోయారు.

★★★

### సీన్స్

ఓ సినీ తారని అడిగాడు విలేకరి–

''మీకు ఎక్కువగా సంతృప్తి కలిగే సీన్స్ ఏవిటి?''

''శోభనం సీన్స్'' ఠక్కున చెప్పిందా తారమణి.

–విక్కీ (కరీంనగర్)

# స్నేహలత

★ యస్.మదన్

చదువు: బియస్సీ, వయసు: 19సం.లు, హాబీలు: వీడియోగేమ్స్, అడ్రసు: యస్.మదన్, కేరాఫ్ సిన్‌హట్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ ప్రై.లి., 83, సెరం గూన్ జిడిఎన్ వే, సింగ పూర్-555979.

★ పి.విశాల్‌కుమార్

చదువు: బి.ఎ, వయసు: 22సం.లు, హాబీలు: సినిమాలు చూడటం, అడ్రసు: పి.విశాల్‌కుమార్, పి.ఒ బాక్స్: 2736, అజ్మాన్, షార్జా, దుబాయ్.

★ పి.ఎస్.లింగన్న

చదువు: బి.ఎ, వయసు: 23సం.లు, హాబీలు: కంప్యూటర్ నేర్చుకోవడం, అడ్రసు: పి.ఎస్.లింగన్న, ఎస్.అజ్మాన్, పి.ఒ.నెం: 1433, యు.ఎ.ఇ.

★ యం.జంపయ్య

చదువు: 10వ తరగతి, వయసు: 25సం.లు, హాబీలు: పుస్తకాలు చదవడం, అడ్రసు: యం.జంపయ్య, ఐడిపిఎల్, సౌభాగ్యనగర్, రంగారెడ్డి-500037.

★ పి.ప్రకాష్‌రావ్

చదువు: డి.ఎమ్‌ఇ, వయసు: 25సం.లు, హాబీలు: టి.వి చూడటం, అడ్రసు: పి.ప్రకాష్‌రావ్, ఎ 49/3, జెఎన్‌పిటి టౌన్‌షిప్, యురాన్ న్యూముంబాయి-400707.

★ యం.శ్రీధర్

చదువు: బి.కాం, వయసు: 20సం.లు, హాబీలు: సంగీతం, అడ్రసు: యం.శ్రీధర్, ఇంటినెం: 1-3-19, బస్తీనెం: 2, ఎల్లందు, ఖమ్మం.

★ ఆర్.ప్రభాకర్‌రెడ్డి

చదువు: ఐటిఐ, వయసు: 19సం.లు, హాబీలు: సినిమాలు చూడటం, అడ్రసు: ఆర్.ప్రభాకర్‌రెడ్డి, మాల్కాపురం పోస్ట్, నాల్కల్ మండలం, జహీరాబాద్, మెదక్ జిల్లా.

★ కె.రాజ్‌కుమార్

చదువు: -, వయసు: 24సం.లు, హాబీలు: సంగీతం వినడం, అడ్రసు: కె.రాజ్‌కుమార్, ఎస్.ఎల్.వి.క్లినిక్, పాములపాడు పోస్ట్, ఆత్మకూర్ తాలూకా, కర్నూల్ జిల్లా-518442.

★ వి.శ్రీనివాసరావు

చదువు: బి.కాం, వయసు: 20సం.లు, హాబీలు: పుస్తకాలు చదవడం, అడ్రసు: వి.శ్రీనివాసరావు, సన్నాఫ్ రమణ, తాళ్లపాలెం పోస్ట్, రామచంద్రపురం మండలం, తూ.గో.జిల్లా.

★ సాయిచంద్రశేఖర్

చదువు: టిపిటి, వయసు: 24సం.లు, హాబీలు: పత్రికలు చదవడం, అడ్రసు: సాయిచంద్ర కోచింగ్ సెంటర్, కొల్లాపూర్, మహబూబ్‌నగర్-2.

★ కచ్చి వెంకటకృష్ణ

చదువు: డిగ్రీ, వయసు: 26సం.లు, హాబీలు: ప్రకృతి ఆరాధన, అడ్రసు: కచ్చి వెంకటకృష్ణ, సన్నాఫ్ కె.వెంకయ్య, ఇంటినెం: 5-483, ఉస్మాన్‌సాహెబ్‌పేట, నెల్లూరు-2.

★ యండి.చాంద్‌పాషా

చదువు: బి.కాం, వయసు: 18సం.లు, హాబీలు: పాటలు వినడం, అడ్రసు: యండి.చాంద్‌పాషా, చందుర్తి పోస్ట్, కరీంనగర్ జిల్లా-505403.

★ జె.పి.సైదులు

చదువు: బి.కాం, వయసు: 20సం.లు, హాబీలు: పత్రికా పఠనం, అడ్రసు: జె.పి.సైదులు, కేరాఫ్ ఎం.ఎస్.టైలర్స్, మునుగోడు, నల్లగొండ-508244.

★ డి.శ్రీనివాసులు

చదువు: బియస్సీ, వయసు: 19సం.లు, హాబీలు: పత్రికలు చదవడం, అడ్రసు: డి.శ్రీనివాసులు, ఇంటినెం: 28-759, ఎం.ఎస్.స్కూల్ ఎదుట, నూనేపల్లి, నంద్యాల్-2.

★

వాళ్ళిద్దరూ రాబర్ట్ ఇంటలేని సమయంలో వచ్చేవారు. గత వారం రోజులుగా మహేష్ ఒక్కడే వస్తున్నాడు. సరోజ రావడం లేదెందుకో? ఒంటరి సమయం...పర పురుష సాంగత్యం...రాబర్ట్ అనుమతి... పురివిప్పే కోరికలు...వెరసి మహేష్ మీద మరులుగొనేలా చేసింది. మహేష్ కూడా చనువుగా మాట్లాడసాగాడు. 'నా భర్త పరస్త్రీలతో తిరుగగా లేనపుడు, నేను ఒక్క మగాడితో ఉంటే తప్పేంటి?' అనుకొనే స్థితికి వచ్చేసాను. దానికి తోడు భర్త బయటి తిరుగుళ్ళతో తనని అలక్ష్యం చేస్తున్నాడు ఈ మధ్యకాలంలో. ఏం...తనకు కోరికలు ఉండవా? నేను మహేష్ ద్వారా తీర్చుకోవాలనుకుంటే తప్పేమిటో తోచలేదు.

★★★

ఈరోజు శుక్రవారం.

భర్త ఇంట్లో లేడు. నేను తలారా స్నానం చేసి గాలికి అలా కురులు వదిలేశాను. మహేష్‌కు ఇష్టం అయిన లేత గులాబీ రంగు చీర, మేచింగ్ జాకెట్ వేసుకున్నాను. మహేష్ రాక కోసం ఎదురు చూడసాగాను. 'ఈరోజు మా స్నేహానికి ముసుగుతీసి..తనివి తీరా ఒకరిలో ఒకరు లీనమవ్వాలి' అని నిశ్చయించుకున్నాను.

ఏదీ ఇంకా మహేష్ రాలేదెందుకనీ? ఇక తాళలేక-నేనే మహేష్ ఇంటికి బయల్దేరాను. వారింటిని సమీపించిన నేను తలుపులు వారగా తెరిచి వుండటంలో లోపలికి వెళ్ళాను. బెడ్‌రూం నుంచి ఏవో మాటలు నా గురించి వినరావడంతో కుతూహలం చంపుకోలేక తలుపు 'కీ హోల్' లోంచి చూసి నిర్ఘాంతపోయాను నేను. సరోజ, మహేష్ నగ్నంగా ఒకరినొకరు పెనవేసుకుని వున్నారు.

''సరూ! మొత్తానికి అనూరాధ లైన్లో పడింది. అబ్బా! ఏం ఫిగరు. వెలుతుర్లో దాని బట్టలు విప్పి...అణువణువూ కసితీరా అనుభవించాలి. నీకు చాలా థ్యాంక్స్ అలాంటి 'ఫిగర్'ని నాకు పరిచయం చేసినందుకు! అయినా నీ ఋణం ఉంచుకోనులే!'' తన్మయత్వంగా చెప్పుకుపోతున్నాడు మహేష్. నా శరీరం గురించి అతనలా పచ్చిగా చెబుతుంటే...ఎందుకో నాకు కన్నీళ్ళు ఆగలేదు.

ఎంత నయవంచన? ఇన్నాళ్ళు ఇతను చూపేది ప్రేమనుకుంది. కేవలం తన భర్త ద్వారా తనకు లభించని సుఖాన్ని ఇతనితో పొందాలనుకుంది. ఛీ..ఛీ..భార్య, భర్తల అనుబంధం గూర్చి తనకింతేనా తెల్సు? పవిత్ర భారతావనిపై పుట్టిన తనకీ తెగులేమిటి? అని నన్ను నేను ప్రశ్నించుకుంటూ...మా ఇంటికి వచ్చి బెడ్‌రూంలో తలగడలో తల దాచుకుని వెక్కి వెక్కి ఏడ్చాను. ఎంతసేపలా ఏడుస్తూ గడిపానో నాకు తెలీలేదు.

ఎప్పుడు వచ్చాడోగానీ రాబర్ట్ నా పరిస్థితిని గమనించి నా దగ్గరకొచ్చి నా తల నిమురుతూ ''అనూ డార్లింగ్! నీవింత అప్‌సెట్ అవుతావని నేను కలలో కూడా వూహించలేదు. నా బలహీనత ద్వారా నిన్ను బాధపెట్టినందుకు నన్ను క్షమించు. ఇకపై ఏ స్త్రీని గూర్చి ఆలోచించను. ప్రామిస్!'' అన్నాడు నాతో.

సంభ్రమాశ్చర్యాలకు లోనయింది నా అంతరంగం. నిజంగా! రాబర్ట్‌లో ఇది నేనూహించని మార్పు. అంతే! అమాంతం అతడిని పెనవేసుకుని ముద్దులతో ముంచెత్తాను.

ఆ తప్పు జరిగివుంటే నేను జీవితాంతం బాధపడేదాన్ని. నేను మహేష్‌తో ఆ తప్పు చేయనందుకు నా ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. జన్మలో అలాంటి తప్పుడు ఆలోచనలు నా మనసులోకి రానివ్వను.

## మేకప్ లేకుండా..



మేకప్ లేకుండా నటించడానికి చాలా మంది హీరోయిన్లు ఇష్టపడరు. కారణం వారి వారి 'బలహీనతలు'వారివి. తారలు మేకప్ లేకపోవడం వల్ల ఎక్కడ తాము డీ గ్లామరైజ్డ్ స్టార్‌లుగా వుండిపోవాల్సి వస్తుందోనని తెగ ఫీలైయ్యే వాళ్లు లేకపోలేదు. అయితే మేకప్ లేకుండా నటించడం అనేది ఈరోజుల్లో ఓ ప్రత్యేకత అయి కూర్చుంది. ఆమధ్య 'మాచిస్'లాంటి అవార్డు విన్నింగ్ సినిమాలో నటించి జాతీయ స్థాయిలో ఉత్తమనటి అనిపించుకున్న టాబూ నిజానికి గ్లామరస్ హీరోయిన్‌గా అందరికీ తెలుసు. అయితే టాబూ మేకప్ లేకుండా ఓ సినిమాలో నటిస్తుందట ఇప్పుడు. ప్రియదర్శన్ దర్శకత్వం వహించే 'హేరా ఫేరీ' అనే చిత్రంలో టాబూ ఇలా వితవుట్ మేకప్ మనకి దర్శనం ఇస్తుందట. టాబూ ఒరిజినల్ అందం ఎంత ఆకట్టుకుంటుందో?

-జె.ఎం.